14

# 2 థెస్సలొనీకయులకు: నూతన క్రైస్తవులను దిద్దుట

### శీర్షిక

ఈ రచన దానిని పొందినవారి పేరుతో పిలువబడింది (1:1). థెస్సలొనీకయుల సంఘానికి యిది పౌలు యొక్క రెండవ లేఖ.

### పూర్వ చరిత్ర

మొదటి ఉత్తరం వ్రాసి ఎక్కువ కాలం కాకముందే ("1 థెస్సలొనీకయులకు: నూతన క్రైస్తవులను బలపరచుట" అనే వ్యాసాన్ని చూడు), పౌలుకు మరొక సమాచారం అందింది. ఈ సమాచారం థెస్సలొనీకయలోని సంఘానికి రెండవ లేఖ వ్రాయడానికి ప్రేరేపించింది (3:11). తక్కిన విషయాలతో పాటు, తప్పుడు బోధను ఉపదేశించుతూ, తన పేరట ఒక పత్రిక వచ్చినట్టును అది సంఘం మధ్య ప్రచారంలో ఉన్నట్టును సమాచారం అందింది (2:2). అతని అసలు ఉత్తరంలో ప్రస్తావించబడిన రెండు అంశాల మీద యింకను ముందుకు ఉపదేశం అవసరమైయుంది: ఒకటి, ప్రభువు యొక్క రెండవ రాకడ (2:2 గమనించు; 1 థెస్సలొనీకయులకు 4:13–5:11 చూడు), రెండవది, యథార్థమైన కృషి యొక్క విలువ (3:11ను గమనించు; 1 థెస్సలొనీకయులకు 4:11 చూడు).

క్రీస్తు రెండవ రాకడ అప్పటికే సంభవించినట్టు కొందరు ఉపదేశిస్తున్నారు, (2:2 గమనిక NKJVలో మరియు యితర నవీన తర్జుమాలు). క్రైస్తవులు క్రీస్తుతో కూడ "లేపబడి," ఆయనతో కూడ "ఏలుతున్నారు" (ఎఫెసీయులకు 2:5, 6 గమనించు) అనేది పౌలు శరీర పునరుత్థానాన్ని సూచించలేదని కొందరు గ్రహించలేదు. గనుక కొందరు "పునరుత్థానము గతించిపోయినట్టు" (2 తిమోతి 2:18) తీర్మానించారు. అంటే, క్రీస్తు ముందుగానే వచ్చినట్టు భావించారు. వారు తమ సిద్ధాంతాలతో థెస్సలొనీకయ సంఘాన్ని బాధిస్తున్నారు (1:7; 2:2).

సంఘం తమ్మును పోషిస్తుందని ఎదురు చూస్తూ, స్థానిక సంఘంలోని కొందరు పని చేయడం మానివేశారు. పరులజోలికి పోతూ, వివాదాన్ని రేపుతూ వారు కాలం గడుపుతున్నారు. ఆ రెండు సమస్యలు ఒకదానితో ఒకటి సంబంధం కలిగియున్నట్టును, ఏ పనియు చేయక ఉండేవారు పౌలు తొలి ఉత్తరాన్ని అపార్థం చేసికొని, రెండవ రాకడ అప్పుడే రానున్న సమాచారాన్ని వ్యాపింపజేస్తున్నట్టున్నారు. ఆ విషయంలో తమ్మును తామే ఒప్పించుకొని, పని చేయనవసరం లేదని వారు తీర్మానించుకున్నట్టున్నారు. ఈ రెండు సమస్యలు ఒకటిగా ముడివేయబడ్డాయో లేదో, గాని స్థానిక సంఘం యొక్క

సామరస్యాన్ని వారు చెరుపుతున్నారు.

ఈ ఉత్తరంలో బహు సవాలుతో కూడిన విషయం "పాప పురుషుని" గూర్చిన (2:3నుండి., KJV) లేదా "ధర్మ విరోధ సంబంధమైన పురుషుడి" (నవీన తర్జుమాలు) ప్రస్తావన. మొదట, అపొకలిప్టిక్ భాషను పౌలు ఉపయోగిస్తున్నాడు. లేకుంటే అది నేరైన డాక్యుమెంట్ అయ్యుంటుంది. రెండవది, తన భావమేమైయుందో థెస్సలొనీకయులకు ముందుగానే పౌలు వివరించాడు (2:5, 6), కాని మన యొద్ద వివరణ లేదు. "పాప పురుషుని," యోహాను మాట్లాడిన "క్రీస్తు విరోధితో" గుర్తించడం నేడు సర్వసాధారణమైపోయింది. అయితే "క్రీస్తు శరీరధారియై" రాలేదనే ఎవడైనా "క్రీస్తు విరోధియేనని" యోహాను సూచించాడు (2 యోహాను 7), ప్రత్యేకించి క్రీస్తు విరోధులని జ్ఞాన తత్వవాదులకు వర్తింపజేశాడు. యోహాను (1 యోహాను: "నిత్య జీవం నిశ్చయం"; 2, 3 యోహాను: "క్రైస్తవ ఆతిథ్యంలో చేయవలసినవి, చేయకూడనివి" అనే వ్యాసపు నోట్సు చూడు). సంవత్సరాల క్రిందట ఈ భాగాన్ని ఒక గుంపువారు పోపుకు వర్తింపజేశారు. మరొక గుంపువారు మహమ్మదుకు వర్తింపజేశారు. అప్పటిలో జరుగుతున్న ఏదో యొక దానికి పౌలు సూచిస్తున్నట్టున్నాడు (2:7), ఎప్పుడో వచ్చే దానిని కాదు. థెస్సలొనీకయులకున్న పరిజ్ఞానం మనకు లేనందున, దాని భావం విషయంలో మనం మౌఢ్యంగా ఉండనొల్లపడదు. "ధర్మ విరోధ సంబంధమైన పురుషుడు" అనేది ఎవరు లేక ఏమి అనేది నిశ్చయంగా మనం ఎన్నడూ గ్రహించలేక పోవచ్చు, కాని వానిని ప్రస్తావించడంలో పౌలు యొక్క పాయింటును మనం అర్థం చేసికోవచ్చు: క్రీస్తు అప్పటికే తిరిగి రాలేదు.

**అవుట్‌లైన్**

వందన వచనం (1:1, 2).

I. థెస్సలొనీకయుల పట్ల అక్కర (1:3–12).
   A. వారు హింసింపబడుతుండేవారు (3–6 వచనాలు).
   B. క్రీస్తు తిరిగి వచ్చినప్పుడు, సమస్తము కుదుటబడుతుంది (7–12 వచనాలు).

II. రెండవ రాకడను గూర్చిన దోషాన్ని దిద్దుట (2)
   A. ప్రభువు రాకడను గూర్చిన వివరణ (1–12 వచనాలు).
   B. త్రోవ తప్పు కూడదనే ఆదేశం (13–17 వచనాలు).

III. అక్రమముగా నడుచుకొనువారినుండి తొలిగిపొమ్మనే ఆజ్ఞ (3:1–15).
   A. ఎక్కువ మంది పౌలు ఉపదేశాన్ని వెంబడిస్తున్నారు (1–5 వచనాలు).
   B. అలా చేయనివారు క్రమశిక్షణకు లోనౌతారు (6–15 వచనాలు).

దీవెన (3:16-18).

**2 థెస్సలొనీకయులకు వ్రాసిన పత్రికనుండి పాఠాలు**

పాత దోషాలే మానక క్రొత్త దుస్తులతో తిరిగి ప్రత్యక్షమౌతున్నట్టున్నాయి. ఆలాగే, రెండవ రాకడ, పునరుత్థానము, తీర్పు అనేవి గతంలో ఉన్నవే తిరిగి నేడు మనతో ఉన్నాయి. ఆలాటి ఉపదేశమువలన "మీ మనస్సులో కలవరపడకుడి, వెరవకుడి" అని పౌలు అంటాడు. క్రీస్తు తిరిగి వచ్చినప్పుడు, ప్రతి ఒక్కరికి ఆ సంగతి తెలుస్తుంది (అపొస్తలుల కార్యములు 1:11; ప్రకటన 1:7); అది సంభవించిందని మనం తెలిసికొనడానికి ప్రత్యేకమైన అంతర్ దృష్టిగల ఉపదేశకునిమీద మనం ఆధారపడనక్కర లేదు.

బైబిలంతటిలో బహుగా ఒణికించే లేఖన భాగాలలో 2:10-12 ఒకటి. మనలో ప్రతి ఒక్కరం మన హృదయాలను పరిశీలించుకొంటూ "నేను సత్యాన్ని నిజంగా ప్రేమిస్తున్నానా?" అని ప్రశ్నించుకోవాలి.

"పారంపర్యములు" అనే మాట పౌలు పలుమార్లు ఉపయోగించాడు (2:15; 3:6). ఆ పదానికి అర్థం "కొనసాగించడానికి అప్పగింపబడింది" అని చెప్పవచ్చు - అది మనుష్యులచేత కావచ్చు లేదా దైవ ప్రేరేపిత మనుష్యులచే దేవునినుండి అప్పగింపబడింది కావచ్చు. ఇక్కడ పౌలు ఉద్దేశించింది యిదే. దేవుని "పారంపర్యం" నిరంతరం శ్రేష్ఠమైనదే. ఇతరుల మీద బంధింపబడే మానవ "పారంపర్యం" లేక దేవుని చిత్తాన్ని అతిక్రమించే పారంపర్యం చెడ్డదైయుంటుంది (మత్తయి 15:1-9).

బైబిలు అంశాలలో సంఘ క్రమశిక్షణ బహు ప్రాముఖ్యమైనది అయినా బహుగా నిర్లక్ష్యపెట్టబడినది. క్రమశిక్షణలేని బాలుడు భయ హేతువైయుంటాడు, క్రమశిక్షణలేని సంఘము విపత్కరమైయుంటుంది. సంఘ క్రమశిక్షణ మీద పరిశుద్ధాత్మచే యివ్వబడి దాఖలు చేయబడిన తొలి సందేశం 3:6-15లో కన్పిస్తుంది. జాగ్రత్తగాను, ప్రార్థనా పూర్వకంగాను దీన్ని ఆలోచించు.

---

## "ఎవడైనను పనిచేయనొల్లని యెడల"
## (2 థెస్సలొనీకయులకు 3:6-15)

పని పాప ఫలితంగా మానవ జాతిమీద పెట్టబడిన శాపముగా కొందరు ఆలోచిస్తారు, కాని పని దానంతట అదే శాపము కానేరదు. నరుడు పాపము చేయకముందు ఏదెను తోటను సేద్యం చేయడానికి, దాన్ని కాయడానికి నియమింపబడ్డాడు (ఆదికాండము 2:15). దేవుడును, క్రీస్తును యిద్దరును పని చేసినట్టు బైబిలు నొక్కి చెప్పింది (యోహాను 5:17). ముండ్ల తుప్పలు, గచ్చపొదలు మన శ్రమ జీవితానికి కష్టాన్ని చేర్చుతాయి, అది శాపం (ఆదికాండము 3:17-19). తనంతట అది - పని దీవెనకరమయ్యిందే మన జీవితాలకు ఉద్దేశాన్నిస్తుంది (ఎఫెసీయులకు 4:28 గమనించు).

థెస్సలొనీకయ సంఘంలో, కొందరు ఏ పనియు చేయనొల్లకున్నారు (3:11);

ఇతరులు వారిని పోషించాలని వారు భావించారు: యేసు యొక్క రెండవ రాకడను వారు అపార్థం చేసికొన్నట్టున్నారు. నేటి కొందరివలె, వారి "జీవనానికి ఎవరో ఋణపడినట్టు" వారు భావించినట్టున్నారు. వారి ఉద్దేశం ఏమైయున్నా, న్యాయమైన కృషిలో వారు మునిగియుండ నిష్టపడడానికి పౌలు మూడు సూత్రాలనిచ్చాడు. అవి బలీయమైనవి:

I. దేవుని ఆజ్ఞను బట్టి (3:6, 10, 12).
   A. పౌలు హెచ్చరించడానికిని, బోధించి లోబరచడానికిని ప్రాముఖ్యత చూపేవాడు, కాని అవసరమైనప్పుడు దేవుడనుగ్రహించిన అధికారాన్ని వినియోగించి, "మీకు ఆజ్ఞాపించితిమి గదా" అని అంటాడు (6 వ.; 10, 12 వచనాలు చూడు). ప్రభువైన యేసు క్రీస్తు పేరట మీకు ఆజ్ఞాపించుచున్నాము (6, 12 వచనాలు)!
      1. "మా పారంపర్యము ప్రకారము" కాక "అక్రమముగా" నడుచుకునేవారు (6 వ.) వ్యక్తపరచబడిన దేవుని చిత్తాన్ని మీరుతున్నారు (10 వ.). నెమ్మదిగా పని చేయుచు సొంతముగా సంపాదించుకొన్న ఆహారాన్ని భుజించుమని థెస్సలొనీకయులు హెచ్చరింపబడ్డారు (1 థెస్సలొనీకయులకు 4:11, 12).
      2. "పనిచేయనొల్లనివాడు" (10 వ.; KJV: "పని చేయనివాని") అనేది స్వభావాన్ని గూర్చి మాట్లాడుతుంది.
         ఎ. అవకాశం లేకనో లేక దుర్బలుడు అవడంవలననో పని చేయలేకపోవడం కాదు. విశ్వాసి దుర్బలుడై పనిచేయలేకపోతే, అట్టివానికి మనం సహాయం చేయాలి (యాకోబు 2:14–17; 1 యోహాను 3:16–18).
         బి. వీరు పని చేయనొల్లనివారు. వారు పనిచేయగలరు, కాని పని చేయరు.
      3. "అట్టివారు నెమ్మదిగా పని చేయుచు సొంతముగా సంపాదించుకొన్న ఆహారము భుజించాలి" అని పౌలు ఆజ్ఞాపించాడు (12 వ.).
   B. ఇది ప్రాముఖ్యత లేని విషయమా? కాదు! దేవుడు ఏదైనా చెప్పాడంటే, అది అతిగా ప్రాముఖ్యం! ఇది దిద్దుబాటుకు, క్రమశిక్షణకు అవసరమైనంత ప్రాముఖ్యతగలది (6 వ.).

II. పౌలు యొక్క మాదిరినిబట్టి (3:7–9).
   A. పౌలు దీన్ని కేవలం ప్రసంగించాడా లేక దీన్ని అతడు జీవించాడా? మన మూల వాక్యంలో, వారి మధ్య పరిచర్య చేస్తూ కష్టముచేసి జీవనము చేసిన సంగతిని వారికి జ్ఞాపకం చేశాడు

(1 థెస్సలొనీకయులకు 2:9 చూడు).

B. వారిచేత పోషింపబడే హక్కు పౌలుకుంది (9 వ.; లూకా 10:7; గలతీయులకు 6:6; 1 తిమోతి 5:17, 18 చూడు), యథార్థమైన పనికి మాదిరి కనుపరచడానికి అతడు తనకున్న హక్కును వదలుకున్నాడు.

III. పాపము యొక్క పర్యవసానాన్ని బట్టి (3:6, 11–15). (ఒక క్షణమైన ఏ మాత్రం అనుమానించవద్దు; మనం పాపాన్ని గూర్చి మాట్లాడుతున్నాం – తీవ్రమైన పాపము – దీర్ఘమైన పర్యవసానాలు కలిగినది.)

A. సంఘానికి వచ్చే పర్యవసానాలు:

1. ఈ పని చేయనివారు సంఘము యొక్క సామరస్యాన్ని చెరుపుతున్నారు.

ఎ. వారు “అక్రమముగాను” “క్రమశిక్షణ లేకుండగను నడుచుకొంటున్నారు” (6, 11 వచనాలు).

బి. వారు “పరులజోలికి పోతున్నారు” (11 వ.; 1 తిమోతి 5:13 చూడు).

2. పని చేయనిష్టపడినవారిని వారు నిరాశపరుస్తున్నారు (“వారు నిరుత్సాహపరచబడ్డారు,” RSV), గనుక పౌలు వారిని అడుగవలసి వచ్చింది (13 వ.).

3. సంఘము యొక్క పలుకుబడి దెబ్బతింటుంది (1 థెస్సలొనీకయులకు 4:12ఎ గమనించు).

B. పనిచేయనొల్లనివారికి కలిగే పర్యవసానాలు:

1. వారు కేవలం యితరులకు భారంగా ఉండడం మాత్రమే గాక, యథార్థమైన పనికి వచ్చే దీవెనలను వారు పోగొట్టుకొంటున్నారు (1 థెస్సలొనీకయులకు 4:12బి గమనించు).

2. వారు మారుమనస్సు పొందకుంటే, వారు బహిరంగంగా క్రమశిక్షణ చేయబడతారు (6, 14, 15 వచనాలు).

ఎ. దిద్దుబాటు క్రమశిక్షణ కేవలం అవినీతిపరులకు (1 కొరింథీయులకు 5) లేక అబద్ధ బోధను ఉపదేశించేవారికి మాత్రమేనని (రోమా 16:17) మనం తలంచవచ్చు, కాని పరులజోలికి పోవడంలాంటి పాపాలు క్రీస్తు శరీరాన్ని హానిపరుస్తుంటాయి. గనుక, తాను ఆరంభించినట్టే పౌలు ఈ చర్చను ముగిస్తున్నాడు: “వీరిని క్రమశిక్షణలో ఉంచు” (6, 14 వచనాలు).

బి. “సహవాసంనుండి తొలిగిపోవడం” అని దీన్ని మనం కొన్నిసార్లు పిలుస్తాం. దోషియైన సహోదరునితో సహవాసం

చేయకపోవడం యిందులో ఉంది (14 వ.). "అట్టివానితో భుజింపను కూడదు" అని పౌలు కొరింథీయులకు సలహా యిచ్చాడు (1 కొరింథీయులకు 5:11 చూడు). మనం చర్య తీసికొనక ముందు మారుమనస్సు పొందనొల్లని సహోదరునితో అదే రకమైన బాంధవ్యాన్ని పెట్టుకోకూడదు.

సి. ఉద్దేశమేమంటే, దోషం చేసే సహోదరుడు తాను చేస్తున్న దోషం విషయమై సిగ్గుపడునట్లు చేయడం (14 వ.), అతడు సిగ్గుపడి మారుమనస్సు పొందడం. "ప్రభువైన యేసు దినమున వాని ఆత్మ రక్షింపబడునట్లు" (1 కొరింథీయులకు 5:5) తప్పు మార్గమున వెళ్లుతున్న సహోదరుని తిరిగి వెనుకకు మళ్లించడమే దిద్దుబాటు క్రమశిక్షణ యొక్క ఉద్దేశం. 15వ వచనంలోని ఉపదేశంతో పౌలు ఈ చర్చను ముగిస్తున్నాడు: "అయినను అతనిని శత్రువుగా భావింపక సహోదరునిగా భావించి బుద్ధి చెప్పుడి."

ముగింపు

జీవితంలో తమ సొంత భారమును భరించుకొంటూ పోయే బాధ్యతగల పౌరులుగా ఉండునట్లు పిల్లలకు నేర్పించడంకంటె ఎక్కువ ప్రాముఖ్యమైన విషయాలు తక్కువగా ఉంటాయి. "క్రీస్తునందు పసిపిల్లలకును" మనమీసంగతులు ఉపదేశించవలసి ఉంటుంది.